సిలికానాంధ్ర నిర్వహించిన జానపద గీత రచన పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన పాట

# తల్లి జోల

యం.స్వరాజ్యలక్ష్మి

ఎందుకయ్యా తండ్రి ఎదలోన ఈ బాధ
ఎన్నెల్లో సల్లగా నిదురపోవయ్యా
నిదురలో కమ్మని కలలు కనవయ్యా
కలలోన అమ్మని మరచిపోకయ్యా ||ఎందు ||

ఏడాదికేడాది ఎదిగేటి పసికూన
ఏడేళ్ళకే నీకు ఇంటి బరువెత్తేను
అందలం ఎక్కించు అయ్య పోయాడని
ఆ ఆ లు నేర్పని అమ్మనయ్యానురా
ఏ తీరుగానయిన నిను తీర్చిదిద్దుతా
నా మీద ఏ అలుక పెట్టుకోకయ్యా ||ఎందు ||

కలిమిలేములు ఎపుడు కావురా శాశితం
నీలాల నీ కనుల మెరుపులే నా ధనం
నాతండ్రి నీకన్న బంగారమేదిరా
కనుల ముందర నువ్వు నిలుసుంటె సాలురా
ఆ సందురుని వోలె దినదినము పెరగాల
నా కంటి కన్నీరు పన్నీరు కావాల ||ఎందు ||

నా ఒంటి నెత్తురుని సెమటగా కరిగించి
నిను మింటి కెగిసేటి రేడల్లె పెంచుతా
దేవుడై ఏనాడు రాయివై పోకురా
మంచినే పెంచేటి మడిసల్లె ఉండురా

Smt. M. swarajya Lakshmi.
2-2-1105/5/2
Krishnaveni Apartments
Tilak nAgar
HYDERABAD.
Ph No.31020915

కొడుకంటె నువ్వన్న పేరునే తేవాల
బతుకంత దీపాల పండుగై పోవాల ||ఎందు ||

ఔఔఔఔ

## బోనాలు

చిమ్మపూడి శ్రీరామమూర్తి

బైలెల్లి రారండమ్మో
బోనాల తిరణాలకు...
అందాల మన తల్లి
హంస నడకల తల్లి
మురిపాల మన తల్లి
మెరిసే పాలవెల్లి....................... ||బైలెల్లి||

పూల రధము మీద
ఊరేగుతున్నాది
పాలపొంగుల పైన
చూపేసి ఉన్నాది
ముక్కుపుడకా తెచ్చి
మొక్కుబడులూ తీర్చి
బాల చీరాకట్టి
మాలమెడలో వేయ

దండాలు - దండాలు
తల్లి పోలేరమ్మ
ఏరోజు నీపూజ
మరచి పోలేరమ్మ
మాంకాళి మాతంగి
మాతిరుపతమ్మ
కలిమి చెలిమీనిచ్చి

కాపాడు మాయమ్మ .... ||బైలెల్లి||

ఓం శక్తి జైశక్తి
ఆది పరాశక్తి
కొండదేవర తల్లి
గుండెల్లా ఉండమ్మా
ఊరముత్యాలమ్మ
గౌరి అంకాలమ్మ
దీవించరావమ్మ
దిక్కు చూపావమ్మా..... ||బైలెల్లి||

యాపాకు మండలతో
సొంపైనకుండల్తో
డప్పుల్ల చప్పుళ్ళ
దరువుల్లు వేయంగ
గలగల గంగమ్మ
పరవళ్ళు తొక్కంగ
మళ్ళన్ని తడవంగ
మన చేలు పండంగ.... ||బైలెల్లి||

CH. Sri Ramamurthy.
H.No 417-A
Road: 9 - A
Newnagole Colony
Hyderabad - 35
Ph.No. 24034459

జనవరి 2006 - మీ సుజనరంజని 25 వ సంచిక..!!ఈ సంచికనుంచీ ఆకర్షణీయమైన శీర్షికలు మరిన్ని ఆరంభమౌతున్నాయి..కొన్నింటిలో మీరూ పాల్గొనండి..వివరాలకోసం ఇక్కడ క్లిక్ చేయండి